తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 14 ఏప్రిల్ 2024

పేజీలు : 08

Follow :


## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సత్ప్రవర్తన కలిగి మంచిగా మారితే రౌడీ షీట్ తొలగింపు: జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 13(జనంసాక్షి) రాబోయే పార్లమెంటు ఎన్నికలు,శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం పాల్పడే అవకాశమున్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్, గత ఎన్నికలలో గొడవలో సంబంధం ఉన్న వారిపై నిఘా ఏర్పాటు చేస్తూ జిల్లా పరిదిలో ఇప్పటివరకు 354 కేసులలో 693 మందిని బైండోవర్ చేశామని తెలిపారు.జిల్లా టాస్కోఫ్సర్స్ కార్యాలయంలో ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా పరిదిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 80 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది.జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన బైండవర్ ను ఉల్లంఘించి మళ్ళీ నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పీడీ యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని



హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహాదా పడినట్లయితే, వారిపై ఉన్న రౌడీ సీట్లు తొలగించడానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్ లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు.



## ఈద్ మిలాద్ (దావత్)లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

### స్వాగతం పలికిన ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్

### కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 13

దేవరకొండ పట్టణ ఈద్గా మరియు మక్కా మసీదు కాంప్లెక్స్ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీముద్దీన్ బాలు నాయక్ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు.కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలపల్లి నరసింహ, వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, ముస్లిం మత పెద్ద మూఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి, సిపిఐ నేత పళ్ళ నర్సింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దూదిపాల వేణుధర్ రెడ్డి,జాలే నరసింహారెడ్డి, మొహమ్మద్ సిరాజ్ ఖాన్,వర్త్య దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు,మహమ్మద్ ఇలియాస్ పటేల్ , ఎంఏ ఖదీర్, సయ్యద్ అజీజ్, మహమ్మద్ సలీం, సయ్యద్ దస్తగీర్,మహమ్మద్ షకీల్, మహమ్మద్ ఖాజా మోహినొద్దీన్,ఎస్ కే బురాన్, మహమ్మద్ ముజీబ్ , సయ్యద్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు

# సద్వినియోగం చేసుకోవాలి

### ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ - అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన

రామన్నపేట, ఏప్రిల్ 13 (జనంసాక్షి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని హక్కులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు బాలికలకు చదవుకునే అవకాశం లేదని , స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగం లో కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం ప్రతి భారతీయుడు చదువుకునే అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించారని దానిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలు చదువు తప్ప మరే ఆలోచన లేకుండా భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు, యువత ఆన్ లైన్ లో అవసరం లేని వాటి జోలికి వెళ్ళి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ విద్యార్థులు





చదువుకునే పుస్తకాలతో పాటు దేశ నాయకులు జీవిత చరిత్రను, కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు కలలు కనండి, ఆ కాలంలోనే నిజం చేసుకోండని ఆమె విద్యార్థులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ప్యానల్ %ఒ%రిటైనర్ న్యాయవాదులు మామిడి వెంకట్ రెడ్డి ,దంతూరి సత్తయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు స్వామి, సీనియర్ న్యాయవాది జగతయ్య, బార్ అసోసియేషన్ కల్చరల్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, పాఠశాల/కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ స్మిత మేడం, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీఫ్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 25 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత...

చింతపల్లి ఏప్రిల్ 13(జనం సాక్షి) చింతపల్లి మండల శివారులో వాహనాలను తనిఖీ చేయుచుండగా అశోక్ లేలాండ్ లో అక్రమంగా తరలిస్తున్న 25క్వింటాల రేషన్ బియ్యాన్ని ఎస్సైబి యాదయ్య పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే బుద్ధవానిపల్లి గ్రామం, వెల్దండ మండలం నాగర్ కర్నూల్ జిల్లా చెందిన 'జనిగేలా ఆంజనేయులు తండ్రి నారయ్య మరియు ఎడ్ల తిరుపతి తండ్రి లింగయ్య' లను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

## పోలీసుల దాడులు 5 లీటర్ల సారాయి స్వాధీనం

తుంగతుర్తి ఏప్రిల్ 13 (జనం సాక్షి) ఎక్సైజ్ పోలీసులు సివిల్ పోలీసుల



ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏనుకుంట తండా మానాపురం గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ సివిల్ పోలీసుల ఆధ్వర్యంలో సారాయి తయారు చేస్తున్న గృహాలపై దాడులు చేశారు ఈ మేరకు యేనెకుంట తండా తండాకు చెందిన బానోతు లింగమ్మ ఇంటిపై దాడి చేయగా ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఈ దాడుల్లో తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు ఎక్సైజ్ ఎస్ఐ గణేష్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహించరాదు

### -జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ధాన్యమును మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని,చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. 24 గంటలు దాన్యం కొనుగోలు పై మానిటరింగ్ కొనసాగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సంబంధిత అధికారులతో కలిసి సూర్యాపేట మండలం ఇమాంపేట, పెన్ పహాడ్ మండల పరిధిలో పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులపై ఆరా తీసి, ధాన్యం కొనుగోళ్ళపై అక్కడి రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామని, సమస్యలు లేకుండా ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగేందుకు, మద్దతు ధర కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు.ధాన్యం అమ్మకాలపై ఎక్కడైనా సమస్య వస్తే నివారించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని సమస్యలు తలెత్తితే రైతులు, నిర్వాహకులు సదరు నంబర్ ని సంప్రదించి పరిష్కారాలు పొందవచ్చని సూచించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

పెన్ పహాడ్ ఏప్రిల్ 13 (జనం సాక్షి) :
మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం మహమదాపురం గ్రామాల్లోని సెల్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ లో నమోదు చేయ్యాలని, ఎగుమతులు వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో 48 గంటల లోపు డబ్బులు జమ అయ్యేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండడం కోసమే ఈ కోనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు ధాన్యం కొనుగోల్లలో తేడాలు వస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై



అధికారి రాములు, యేయస్వో పుల్లయ్య, తహశీల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఏవో క్రిష్ణ సందీప్, ఎపిఎం అజయ్ నాయక్, ఆర్ఐలు సుందరి మట్టయ్య , దైద స్వప్న, సిసీ చెన్నయ్య, ఏఈ వోలు మనోజ్, గోపి, వివోఏ విజయ,స్వరూప, వివోలు శైలజ, నీరజ, సుమతీ,చంద్రకళ,లలితమ్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి



నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 13,(జనంసాక్షి)
అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శనివారం ఆయన అర్జల బాబి, ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మాలిక సదుపాయాలు కల్పించాలని,వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, సారసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ మదర్స్ వర్క్ షాప్ పై అవగాహన..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ మదర్ వర్క్ షాప్ పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ప్రమీల ప్రీస్కూల్ పిల్లల తల్లులకు న్యూట్రిషన్ హెల్త్, బ్యూటిషియన్, టైలరింగ్ క్రాఫ్ట్ పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఐటీసీ ఎన్టీవో మాస్టర్ ట్రైనర్ డి.రాధ, సూపర్వైజర్ సక్కుబాయి, అంగన్వాడీ టీచర్లు, ప్రీస్కూల్ తల్లులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్య కార్యవర్గ ఎన్నిక నామినేషన్ల స్వీకరణ

### - 28న కొత్తగూడెం అసోసియేషన్ హాల్ నందు పోలింగ్ నిర్వహణ

బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నియమావళి ప్రకారం 2024 - 2025 సంవత్సరమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గం ఎన్నిక కొరకు నామినేషన్ల స్వీకరించనున్నట్లు ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 21ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నామినేషన్లను వ్యక్తిగతముగా గాని ఆథరైజేషన్ పొందిన వ్యక్తి ద్వారా గాని పొంది నామినేషన్లను సమర్పించాలని తెలియజేశారు. మధ్యాహ్నం 2:00 ల నుండి 3:00 ల వరకు నామినేషన్ల పరిశీలించనున్నట్లు అనంతరం నిఖర జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. 2024 ఏప్రిల్ 21వ తేదీ నుంచి మధ్యాహ్నం 3:00 ల నుండి 4:00 వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం అనంతరం నిఖర జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నిక జరుగు స్థలము (పోలింగ్ స్థలము) కొత్తగూడెంలో డ్రగ్గిస్ట్స్ అండ్ కెమిస్ట్స్ అసోసియేషన్ హాల్ నందు 2024 ఏప్రిల్ 28వ తారీకు ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు సభ్యుల ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని చారుగుళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో దళారులతో నష్టపోతున్న రైతులు..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ధాన్యం కొనుగోళ్ల విషయంలో మండల రైతులు దళారులతో నష్టపోతున్నారని బీజేపీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు సాయి శ్రీను అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు సమయంలో దళారులు సిండికేట్ గా మారడంతో ధర సరిగా రాక తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యక్తులు ఎలాంటి లైసెన్స్ లేకుండా అమాయక రైతులను ఆసరా చేసుకుని తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేసి కోట్లు గడిస్తున్నారని, సిండికేట్ గా మారి ఈ వ్యాపారం చేస్తూ చేతివాటం చూపుతున్న దళారులను సంబంధిత అధికారులు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటను విక్రయించుకునేలా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ అభ్యర్థి నామ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్13(జనంసాక్షి)
ఖమ్మం నగరం లోని ఖానాపురం హవేలి, యుపీహెచ్ కాలనీలో కొలువైన స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరైన బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , నగర మేయర్ నీరజ , డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ,సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, ఆలయ పాలకవర్గ చైర్మన్ బొల్లి కొమరయ్య సహా తదితరులు ఉన్నారు

## నేరేడుచర్ల హైస్కూల్ కు పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలు బహుకరణ

నేరేడుచర్ల (జనంసాక్షి):



నేరేడుచర్ల హైస్కూల్ 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.30 వేలు వెచ్చించి హైస్కూల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ శనివారం ప్రారంభించారు. 20 సంవత్సరముల క్రితం తాము చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పట్ల అభిమానముతో సీసీ కెమెరాలను బహుకరించినట్లు తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు కోరిన వెంటనే తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సహకరించారని అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యాసంస్థల భద్రత దృష్ట్యా పాఠశాల పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు 30 వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో రాత్రి కాపలాదారు లేక పాఠశాలలోగల విలువైన సామాగ్రి, రికార్డుల భద్రత ఇబ్బందిగా మారిందన్నారు. వాటి భద్రత దృష్ట్యా పూర్వ విద్యార్థులను ఇటీవల పాఠశాలలో వారి ఆత్మీయ సమ్మేళన సమావేశంలో కోరగా స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తోపాటు పాఠశాల ఏఏపీసి చైర్మన్ ఇ. శ్రావణి,ఉపాధ్యాయులు,వై. నరసకుమారి, పి. పద్మావతి, ఎం.సైదులు,రషీద్ ఖాన్, కె.వెంకటేశ్వరరావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి,ఏ. అన్నపూర్ణ,ఎన్. నరసింహ రావు,పి.కళ్యాణి, డి. రవి, ఎం. కృష్ణ ప్రసాద్,కె.శ్రీనివాసరావు,స్రవంతి, కల్పన,కె.శ్రీనివాస్ రెడ్డి,జి.సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండ రాముని వార్షికోత్సవం

నేరేడుచర్ల (జనంసాక్షి):



మండలంలోని కందుల వారి గూడెంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శనివారం 24 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంటపారాధన, మూలవర్యులకు ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం, పట్టు వస్త్రాలు పూలమాలలతో ప్రత్యేక అలంకరణ గావించి నీరాజన మంత్రపుష్పం స్వామి వారికి సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని దాతలు పోరెడ్డి పుల్లారెడ్డి సీతమ్మ దంపతులు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డిబక్కి రెడ్డి,మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి అలివేలు,గ్రామ భక్తజనులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టైక్వాండో శిక్షణ తరగతులు

నల్గొండటౌన్, ఏప్రిల్ 13(జనంసాక్షి)
నల్గొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో కోచ్ ప్రణీత్ ఆధ్వర్యంలో టైక్వాండో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తన ట్రస్టు తరుపున శిక్షణ మెటీరియల్ అందజేసి, శిక్షణ క్లాసులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు నాగులవంచ వెంకటేశ్వర్ రావు,శ్రీరామదాసు హరి కృష్ణ, పిఏ రాం ప్రసాద్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం క్వింటాలలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి..



తుంగతుర్తి ఏప్రిల్ 13 (జనం సాక్షి) ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని ధాన్యం క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బండ రామారం ఐకెపి సెంటర్ వద్ద టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతులు తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు విరబోయిన రమేష్ మాజీ సర్పంచ్ లు గడ్డం ఉప్పలయ్య.. అకారపు సైదులు..నాయకులు పులుసు ఉప్పలయ్య సోమనర్సయ్య. దేవేంద్ర.. బక్కయ్య.. నరేష్.. ఉప్పలయ్య. వీరసోములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి -సూర్యాపేట డీఎస్పీ రవి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికితీసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూర్యాపేట డిఎస్పీ రవి అన్నారు. గత నెలలో నిర్వహించిన ఏఎస్టీఎస్ఓ ఫైనల్ లెవెల్ పరీక్షలలో జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.వారిలో 156మంది స్వర్ణ పతకాలను, 285మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ లను సాధించారు.ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఏదో ఒక రంగంలో అభిరుచి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహిస్తే అత్యుత్తమంగా రాణించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో డిజిఎం సుధాకర్, కో ఆర్డినేటర్ నాగేందర్, ప్రిన్సిపాల్ సతీష్, స్కూల్ డీన్ ప్రవీణ్, ఐపీఎల్ ఇంచార్జ్ కెఎన్ఆర్, బ్యాచ్ ఇంచార్జ్ మంగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో వెల్లి విరిసిన భక్తి పారవశం

### ఘనంగా శ్రీరామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన ధ్వజస్తంభారోహణం



పెన్ పహాడ్ ఏప్రిల్ 13 (జనంసాక్షి) : పెన్ పహాడ్ మండల కేంద్రంలోని సీతారాంపురంలో శ్రీ సీత లక్ష్మణ హనుమంతు గరుడ కీర్తి ధ్వజ సహిత శ్రీ రామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి పారవశ్యం వెల్లి విరిసింది ఆదివారం పురోహితులు ఇటువంటి శివరామకృష్ణ శర్మ బృందం చేతుల మీదుగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగ జరిగింది దీంతోపాటు ధ్వజస్తంభారోహణం నిర్వహించారు కాగా విగ్రహాలను గ్రామానికి చెందిన దాత అర్రెపు సూర్యనారాయణ కుటుంబ సభ్యులు తన తండ్రి అర్రేపు ప్రసాద్ జ్ఞాపకార్థం అందించారు,అదేవిధంగా గ్రామానికి చెందిన కొండ శ్రీనివాసు తమ తల్లిదండ్రులు కొండ లక్ష్మమ్మ రాములు జ్ఞాపకార్థం ధ్వజస్తంభాన్ని దాతగా అందించారు ఈ సందర్భంగా మహిళలు భక్తులు ధ్వజస్తంభ ఆరోహణాన్ని పురస్కరించుకొని నవధాన్యాలను సమర్పించారు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గునిరెడ్డి భిక్షం రెడ్డి, కోశాధికారి నీలకంఠం రవీందర్, ఆలయ నిర్మాణ దాతలు మాజీ సీఐ నీలకంఠం జనార్ధన్, నీలకంఠం జయరామకృష్ణ, శ్రీనివాస్, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ప్రగడ అనురాధను పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం



తుంగతుర్తి ఫిబ్రవరి 13 (జనం సాక్షి) జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పరామర్శిం చారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆమె తండ్రి మరణించారు. దీంతో శనివారం కొత్తగూడెం గ్రామానికి వచ్చి రాపోలు నరసయ్య చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి మరణంతో శోకతప్తులైన అనురాధ ను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ సందర్భంగా నగరి గారి ప్రీతం అనురాధ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన రాపోలు నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పెండెం రామ్మూర్తి,పోలేపాక రామచంద్రు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము జోహార్, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రప్రతిష్ట కు పది వెల విరాళం అందజేత: కూనూరు సంజయ్ దాస్ గౌడ్.



చిట్యాల ఏప్రిల్ 13(జనం సాక్షి): చిట్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ నగర్ లో శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి తెలంగాణ ఉద్యమ నేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రజలందరు ఐక్యత ముందుకు సాగాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో అయోధ్య లో రామ మందిరం నిర్మాణం యావత్ దేశ ప్రజలు గర్వించాల్సిన చారిత్రక విషయం అన్నారు. భువనగిరి బిజేపీ అభ్యర్థి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను ప్రజలందరూ మరో సారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్, భువనగిరి ఎస్.సి మోర్చా ఇంచార్జీ మాస శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్,సీనియర్ బిజెపి నాయకులు జయరపు రామకృష్ణ,చికిలంమెట్ల అశోక్,పురం ప్రశాంత్, వెల్దుర్తి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ పార్లమెంట్ ఎన్నికలో కుందూరు రఘువీర్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపించాలి

నల్గొండ, ఏప్రిల్ 13(జనంసాక్షి) నల్లగొండ జిల్లాలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 15వ తారీఖున సూర్యాపేటలో జరగబోయే పార్లమెంట్ ఎన్ఎస్యుఐ రివ్యూ మీటింగ్ ని జయప్రదం చేయాలని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిను భారీ నుంచి అతి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్ ఎస్ యు ఐ పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గ అధ్యక్షులకు మండల అధ్యక్షులకు రానున్న ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ హరి ప్రసాద్ రితేష్ రావు మహాత్మ గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు సర్దార్ నరేందర్ తదితరులు ఎన్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ అమ్మవారి పడిగ నిర్మానానికి 11000 ఆర్థిక సాయం అందజేత



మర్రిగూడ, ఏప్రిల్ 14, జనం సాక్షి: గ్రామ అభివృద్ధి తో పాటు దేవా లయ ల అభివృద్ధి జరగాలని యువ నాయకుడు దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు, ఈ సందర్బంగా శనివారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ఎస్' సి కాలనీ లో కొలువై ఉన్న గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పడిగ నిర్మానానికి అయన 11000 (పదకొండు వేలు ) రూపయాలను ఆలయ కమిటీ సభ్యులకుఆర్థిక సహాయం అందచేశారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు లో పార్టీ లకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా, రాజకీయా లకు అతీతంగా, గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం లో పెద్ద మేతరి నడిమింటి శ్రీను, నడి మింటి పర్వ తాలు, జిల్లా కృష్ణ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్,నడిమింటి జంగయ్య, రాములు,చెక్క శేఖర్,అంబల్ల రవి గౌడ్,చెక్క నర్సింహా, ఐతరాజు ర మేష్ , చెక్క రమేష్, సుధాకర్, మెట్టు శ్రీకాంత్ , సిర గోని శివ,బడే లక్ష్మీకాంత్, శివ, షేక్ సలీం, కొండూరు శేఖర్ గుప్త, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం

**భక్తిశ్రద్ధలతో కంఠమహేశ్వర సురాంబాదేవి విగ్రహాల పూజలు**

**నూతన దేవాలయము నకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు**



పెన్ పహాడ్ ఏప్రిల్ 13 (జనం సాక్షి) : మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో గౌడ కులస్తుల దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర సురాంబా, కోడిపుంజు, వన మైసమ్మ, రేణుక ఎల్లమ్మ, కౌండిన్య మహర్షి, దేవతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం మూడవరోజు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు ఇటువంటి వెంకట రమణ, ఇరువంటి సత్యనారాయణ శర్మ, కిషోర్, ఇటువంటి రామయ్య శర్మ బృందం చేతుల మీదుగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విగ్రహ మహోత్సవ పూజలో భాగంగా ఈ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది .గౌడ కులస్తులకు ఎంతో ప్రీతికరమైన దైవం శ్రీ కంఠమహేశ్వర సురాంబా దేవి దేవాలయాన్ని దాతల సహకారంతో 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయం వద్ద విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా మహిళలు, మాల ధారణ చేసిన స్వాములు ఈలలతో చప్పట్లతో నృత్యాల మధ్య భాజా భజంత్రీలు నడుమ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం సూపరులను కనువిందు చేసింది అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్ర సమయంలో ప్రతి ఇంటి నుండి బోనాలను గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు ద్వారా ఆలయానికి తీసుకువచ్చి దేవత మూర్తులకు సమర్పించారు. గ్రామానికి చెందిన ఏ ఎస్ ఐ మేకపోతుల శంకర్ గౌడ్ స్వామి, మాల ధారణ చేసిన స్వాముల్లో ఉత్సాహాన్ని నింపి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిపించారు ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ మేకపోతుల రాందాస్, ఆలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానకి రాములు, వైస్ చైర్మన్ ప్రవీణ్, నవీన్, ఏ ఎస్ ఐ మేకపోతుల శంకర్ గౌడ్, కోశాధికారి గూడేపూరి సైదులు, మాజీ సర్పంచ్ మేకపోతుల పిచ్చయ్య, మేకపోతుల సైదులు, మామిడి విజయ్, సీతారాములు, వెంకటేశం, , నాగరాజు, వెంకన్న, కృష్ణ, శ్రీను సందీప్, ఎగ్గడి శ్రీనివాసు, సుందర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి -పోసన బోయిన హుస్సేన్ డిమాండ్



హుజూర్ నగర్, ఏప్రిల్ 13 (జనంసాక్షి): మండల వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం స్థానిక అమరవీరుల భవనంలో చందాల. బిక్షం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో స్థానిక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ అనే గ్రామాల్లో మంచినీటి సమస్యతో ప్రజలు బోర్లు, బావులు గ్రౌండ్ వాటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు, స్పెషల్ అధికారులు గ్రామాలలో పర్యటన చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. రోడ్లు. డ్రైనేజీ. వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా మిషన్ భగీరథ నీళ్ల రాక, మండల వ్యాప్తంగా గ్రామాలలో భగీరథ నీళ్ల కోసం ఎదురుచూసిన వచ్చే పరిస్థితి లేదని వారు విమర్శించారు. ట్యాంకర్ల ద్వారా వాటర సప్లై చేయాలని అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. రానున్న కాలంలో స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సిపిఎం నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుంది. గ్రామాలలో కుక్కలతో ప్రజలు తమ ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని తిరుగుతున్నాయి. స్పెషల్ ఆఫీసర్లు కుక్కల విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఎస్.కె కాశీం, మాదూరి నరసింహచారి, సిద్దిల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలు, పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గాలు

### యం.రాజశేఖర్ రెడ్డిటిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి..



నల్గొండటౌన్, ఏప్రిల్ 13(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎం రాజశేఖర్ రెడ్డి టిఎస్‌యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి దశాబ్ద కాలంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాట పంథాలో ఎనలేని కృషి చేస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్న ఏకైక సంఘం టిఎస్‌యుటిఎఫ్ అన్నారు. నూతన రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ పాలకుల వర్గ స్వభావం కారణంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావట్లేదని, రానున్న రోజుల్లో గత ఉద్యమ స్ఫూర్తితో నిక్కచ్చిగా పోరాడి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ముందుంటుందని తెలియజేశారు. తదుపరి టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ గత పదేండ్ల కాలంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అయిందని, ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ , కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి , జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ,రమాదేవి, జిల్లా నాయకులు యం.మురళయ్య, పగిడిపాటి నరసింహ, ఎరనాగుల సైదులు,ఇఫ్తికార్ అలీ, సి. హెచ్. రవి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్ పి టి సి



రఘునాథపాలెం ఏప్రిల్ 13 (జనం సాక్షి) సూక్యాతండా మండల జడ్పిటిసి మాలోత్‌ప్రియాంక, మరియు ఇతర నాయకులు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ యంపిపి భూక్యా గౌరీ 8వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ లకావత్ సైదులు నాయక్ 2వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దికూరి వెంకటేశ్వరావు ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ ను గెలిపించి రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్నిర్మించుకుందాం:సిపిఎం



రామన్నపేట, ఏప్రిల్ 13 (జనంసాక్షి) భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్ కు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ కోరారు. శనివారం పట్టణ కేంద్రంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థిస్తూ మాట్లాడారు ఈ ప్రాంత ప్రజల పక్షాన పక్షాన ముప్పై సంవత్సరాలుగా నిరాటంకంగా ఉద్యమిస్తున్న జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలన్నారు. రామన్నపేట గతంలో పాత నియోజకవర్గంగా ఉండి ప్రస్తుతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. జహంగీర్ ను గెలిపిస్తే రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్నిర్మిస్తారని ఈ ప్రాంత ప్రజల సమస్యలు రూపుమాపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు నాయకులు బావండ్లపల్లి సత్యం,బోళ్ళ వెంకన్న,రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాగ్యనగర్‌తండాలో ఘనంగా విగ్రహ ప్రతిష్టమహోత్సవం

### గ్రామస్తులు ఆధ్వర్యంలో మహా అన్నదానం



కారేపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) : కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా (మున్యాతండా)లో శనివారం గ్రామదేవత విగ్రహాల ప్రతిష్టామహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఘట్టమైన ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వేదపండితులు ఓంకార శర్మ ఆధ్వర్యంలో అర్చకులు దేవతామూర్తుల విగ్రహాలకు గిరిప్రసాద్ -లలిత దంపలతులతో పాటు గ్రామస్తులతో పంచామృత అభిషేకాలు, యంత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమాలను జరిపారు. గ్రామదేవతల విగ్రహప్రతిష్ట సందర్భంగా గ్రామాన్ని అష్ట దిగ్బంధం చేశారు. గ్రామంలోనికి ఇతరులను రానీయటం, బయటకు వెళ్ళకుండా గ్రామస్తులు కాపాలకాశారు. బలిహరణ, విగ్రహాల ప్రతిష్ట అనంతరం గ్రామ దిగ్బంధనంను సడలించారు. ఈసందర్బంగా గుగులోత్ గూటియా ఆధ్వర్యంలో మహాఅన్నదానం ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గుగులోతు కిషన్, గుగులోతు చిన్న, బానోతు లింగ, గుగులోత్ దార్ల, వాంకుడోత్ బాలియా, జర్పల హేమ్ చంద్, జర్పల హీరాలాల్, వాంకుడోత్ లాలు, వాంకుడోత్ శివలాల్, జర్పల సుదీప్, సందీప్, బీఆర్ఎస్ మాజీ మండల కార్యదర్శి అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్లు బానోత్ హీరాలాల్, అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం



నాంపల్లి ఏప్రిల్ 13 ( జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో ఆ సంఘ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ కలిగి , హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని , పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య , కొండమీది కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, జడ్.పి. హెచ్.ఎస్ నాంపల్లి ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, ఉపాధ్యాయులు కె.అరుణ, కే .శిరీష , బి.రూప, హజ్రా, రజియుద్దీన్, సీతా వెంకటయ్య, కత్తి కృష్ణారెడ్డి, బి దామోదర చారి, కె. సతీష్, ఎన్. గిరి, ఎండి.సాదిక్, పి.విజయ భాస్కర్, బిక్షమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు, బాధ్యతలు టీ ఎస్ యు టి ఎఫ్ రెండు నేత్రాలు

### జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్




రామన్నపేట, ఏప్రిల్ 13 (జనంసాక్షి): ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే కాదు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెండు నేత్రాలు అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం మండల వనరుల కేంద్రం ఆవరణలో మహనీయుల మాసం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వి. శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ మహాత్ముల సేవలు మరువలేనివని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాలు ఆదర్శనీయమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు జనపాల కిషన్, చైతన్య భారతి, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం..

## ప్రచార రథంను జెండా ఊపి ప్రారంభించారు..



చింతపల్లి ఏప్రిల్ 13 (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం మని బిజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు..చింతపల్లి మండల కేంద్రంలో మండలానికి కేటాయించిన ప్రచార రథంను జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్ సీనియర్ నాయకులు కుకూడపు రామకృష్ణ పాల్గొన్నారు..ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.దేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సర్కార్ ముచ్చటగా మూడోసారి కేంద్రం లో బీజేపీ 400 సీట్ల మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయం మని అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్,కుందేళ్ళ చెన్నకేశవ యాదవ్,కోడిధాల శ్రీనివాస్,ఉప్పరమోని కిరణ్, తిరుమల్, అక్కోజీ, లక్ష్మణ్,గడ్డి మహేందర్,శ్రీశైలం, పాలకుర్ల రాజు గౌడ్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల విశ్వాస పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం

**- నూకల సుదర్శన్ రెడ్డి**




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మనదేశంలో పుట్టిన ప్రతి పౌరునికి అన్ని విధాలా విద్య,ఉద్యోగ, అభివృద్ధి, సంక్షేమం, సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన ఏకైక భారతీయుల విశ్వాస గ్రంథం భారత రాజ్యాంగం అని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని బాలెంల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ అధ్యక్షతన జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదివి జ్ఞానవంతులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, న్యాయ సేవ సంస్థ సభ్యులు మారపాక వెంకన్న, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, న్యాయవాది, వ్యక్తిత్వ వికాసనిపుణులు కోక రంజిత్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నిరుపేదలకు అండగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి**

ఆత్మకూర్ (ఎం) ఏప్రిల్ 13 (జనంసాక్షి)
లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బుషి లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించారు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎడ్ల రఘుపాల్ రెడ్డి ఎర్ర యాదిరెడ్డి ఎర్ర వెంకటరెడ్డి ఎర్ర గోవర్ధన్ రెడ్డి ఎర్ర నవీన్ రెడ్డి ఇంజమూరి బిక్షపతి ఎర్ర నర్సిరెడ్డి ఎడ్లక్కాడి నరేష్ కాశి నర్సింగరావు ఇంజమూరి నాగరాజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.







# నవగ్రహాల విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 13 (జనంసాక్షి)
పల్లెర్ల గ్రామంలో నవగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం జరిగింది నవగ్రహాల దాత మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా శశికల రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ నవగ్రహాలకు పూజలు చేయడానికి భక్తులు వేరే గ్రామాలకు వెళ్లి ఇబ్బంది పడుతూ వెళు న్నారు కావున భక్తుల కొరకు గ్రామంలో నవగ్రహాల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు లోడి శ్రీహరి వెంకన్న రాజు నర్సింహా రెడ్డి వేణుగోపాల స్వామి రథం దాత మర్రి గురువయ్య కృష్ణారెడ్డి వెంకన్న శ్రీనివాస్ బద్రి మోహన్ రెడ్డి నరేందర్ రెడ్డి మల్లారెడ్డి శేఖర్ మహేష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 15న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 15న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి , ఎస్.నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మ్యాక్సీ లేజర్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కోదండ రాముడి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలకు రండి

## మంత్రి ఉత్తమ్,పద్మావతి లను ఆహ్వానించిన ఆలయ కమిటీ



**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ ప్రతిష్టా మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి. కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి లనుఆలయ కమిటీ శనివారం ఆహ్వానించింది. ఈనెల 19, 20, 21 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన,శ్రీరామ కళ్యాణ మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంక రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, అలక సైదిరెడ్డి లతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు కొణతం సత్యనారాయణ రెడ్డి,రాచకొండ రామ మోహన్ రావు, పులిజాల రమణారావు,గోళ్ళ సుధాకర్ లు హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

# బూర నర్సయ్య గెలుపు నల్లేరు పై నడక

చండూరు, ఏప్రిల్, 13,(జనంసాక్షి)



భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు నల్లేరుపై నడకేనని బిజెపి జిల్లా నాయకుడు నకిరేకంటి లింగస్వామి గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూర నర్సయ్య గౌడ్ ఒక తెల్లని కాగితం లాంటి మచ్చలేని మనిషి,గత ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీగా తొమ్మిది వేల కోట్ల రూపాయలు తెచ్చిన ఘనత బోర నర్సయ్య దేనిని అన్నారు.పేదల కోసం ఎయిమ్స్ హాస్పిటల్ పాస్పోర్ట్ కేంద్రం, ఫ్లోరోసిస్ పరిశోధన కేంద్రం, ఎన్ హెచ్ హైవేలు,గద్వాల నుండి నల్గొండ మీదుగా రైల్వే ప్రాజెక్ట్ తను చేసిన పునాది నేటికీ సర్వే పూర్తయిందనీ ఆయనకు గెలుపు సునాయాసం అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టి పథకాలే బూర గెలుపుకు గెలుపు పూల బాటలు అవుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రధాని నరేంద్ర మోడీ నిధులతో నడుస్తున్న పథకాలే బిజెపి గెలుపు ఖాయం అన్నారు.ఉచిత రేషన్ బియ్యం,వ్యక్తిగత మరుగుదొడ్లు, వీధి దీపాలు, చెత్త సేకరణ, గ్రామీణ ఉపాధి హామీ, సి సి రోడ్లు, రైతు వేదిలు, నర్సరీలో మొక్కల పెంపకం, బాలింతలకు పౌష్టిక హహారం, స్మశానాక వాటికా, డంపింగ్ యార్డ్, కరోనా వాక్సిన్, ఉజ్వల గ్యాస్ యోజన, కిషన్ సమ్మాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, .ఈ శ్రం కార్డు, జన్ ధన్ ఖాతాలు, అటల్ భీమా యోజన, రైతులకు ఎరువులపై సబ్సిడీ, సుకన్య సమృద్ధి యోజన,నూతన గ్రామా పంచాయితీలకు భవనాలు,గ్రామీణ సడక్ యోజన, ముద్ర లోన్లు, మరెన్నో , పథకాలు, దేశానికి పట్టుకొమ్మలన్నారు. మోదీ దినదిన అభివృద్ధి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.మన తెలంగాణ అభివృద్ధి చెందాలంటే,అది కేవలం మోడీ తోనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి:ఎస్సై సైదాబాబు

చిట్యాల ఏప్రిల్ 13(జనం సాక్షి):




గత కొద్ది రోజులుగా చిట్యాల మండలం చుట్టు ప్రక్కల భువనగిరి వైపు రాత్రి వేళలో దొంగతనాలు ఎక్కువ గా జరుగుతున్నాయి.ఇట్టి దొంగలు ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలో నుండి ఆభరణాలు దొంగిలించుకెళ్తున్నారు కావున అందరూ జాగ్రత్త పడవలెను ముఖ్యం గా విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను దయచేసి జాగ్రత్త పరుచుకోగలరు, తాళం వేసిన ఇళ్ళలో దొంగలు పడటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి,మీరు తాళాలు వేసి ఎటు అయినా వెళ్తే తాళం వేసినట్టు కనపడకుండా కర్టన్లు వేసుకోవలెను,ఇంట్లో ఒక లైట్ వెలిగేలా చూసుకోవలెను,మీరు లేని సమయంలో మీ విలువైన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ బీరువా లో పెట్టుకోరాదు, పొలం పనులకు ఒంటరిగా వెళ్ళే మహిళలు మెడలో బంగారం ధరించరాదు, వయసు పైబడిన వారు చిట్యాల(హైవే )కు వస్తున్నా కూడా మెడలో బంగారం ధరించరాదు అని ఎవరైన అనుమానితులు కనపడిన ఎడల 100 కు కానీ 8712670187 కు కానీ ఫోన్ చేసి తెలుపగలరు అని ఎస్ ఐ సైదా బాబు అన్నారు.

# "రండి ! పండుగ ఆనందం కలిసి పంచుకుందాం. '

**షేఖ్ అబ్దుల్ బాసిత్.,**



ఖమ్మం ఆర్సి,ఏప్రిల్13(జనంసాక్షి) మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా ఒక్కటేనని, కుల మతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తా యని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖా అధ్యక్షులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈ రోజు ఉదయం రాంపూర్ గ్రామం లో, పనికి ఆహారం పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఈద్ మిలాఫ్ " కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ,మనుషులంతా ఒక్కటేనని, కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలి రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని, ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు.కష్టపడి జీవించడం లోనే ఆనందం ఉంది అని, ఉన్న దాంట్లో కుటుంబ సభ్యులు అందరూ సర్దుకుని జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు ఫాతిమా, పర్వీన్, షేహ్నాజ్, పర్వీన్ సుల్తానా, అనీష్, రజీయా, యాకుబ్ బీ, లలీత, లక్ష్మీ, నిర్మలమ్మ, పార్వతీ, జమాత్ సభ్యులు షమీం, అజ్మత్, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంతో మినప పంటకు నిప్పు

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు



కారేపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :

తమ భూమిని అక్రమంగా రెవిన్యూ రికార్డులలో నమోదు చేసుకోవటమే కాకుండా తమ భూమిలో వేసిన మినప పంటకు నిప్పు పెట్టారని బాధితుడు శనివారం కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. బాధిత కుటుంబ తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం సూర్యతండాకు చెందిన చాందావత్ రవి, భూక్యా విజయ్ కుటుంబాలకు మధ్య భూ వివాదం ఉంది. రవికి చెందిన భూమిని విజయ్ తన పేరుతో రెవిన్యూ రికార్డులలో నమోదు చేసుకున్నాడని రవి కుటుంబం ఆరోపిస్తుంది. ఈ క్రమంలో చందావత్ రవికు చెందిన రెండెకరాల భూమిని ఆయన తండ్రి చందావత్ లక్ష్మన్ సాగుచేస్తున్నాడు. దానిలో మినప, జన్న, పెసర పంటలను సాగు చేశాడు. జన్న, పెసర పంటలను కోశారు. మినప పంట చేనులోనే ఉంది. శుక్రవారం మధ్యాహ్నం మినప పంట అగ్నికి ఆహుతైంది. తమ మినప పంటకు విజయ్ ప్రోద్భలంతో అతని బావ రమేష్ నిప్పుపెట్టాడని దీనితో తమరు రూ.60 వేలు నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం ఈవిషయమై ఇద్దరిపై కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు.

# వడ దెబ్బ పై అవగాహన..

## పలు చోట్ల ఓ ఆర్ యస్ పాకిట్స్ పంపిణి..



మధిర ఆర్.సి ఏప్రిల్ 13: (జనంసాక్షి) మండలం పరిధి లో దెందుకురు పి హెచ్ సి వైద్య లు డా పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ల్లో,పట్టణల్లో పారా మెడికల్ సిబ్బంది ప్రజలు కు వడ దెబ్బ గురించి అవగాహన పరిచి అవసరం అయిన వారికీ ఓ ఆర్ ఎస్ పాకిట్స్ సరఫరా చేస్తున్నారు అని ఆరోగ్య పర్యవేక్షకులు లంకా కొండ య్య వివరించారు. ఇందులో భాగంగా శనివారం తొండ్ల గోపవరం, తొర్లపాడు, ఖమ్మంపాడు, చిలుకూరు, దెందుకూరు,దేశినేని పాలెం, మహాదేవపురం, మడుపల్లి, మధిర టౌన్ లో ఆయా ప్రాంత ల్లో అంగన్వాడీ, గ్రామ పంచాయతీలు, వీధి అరుగు లు వద్ద ప్రజలు కు మరియు ప్రత్యేకము గా ఉపాధి హామీ కూలీ లుకు వడ దెబ్బ గురించి సంపూర్ణ గా అవగాహన పరచి ఓ ఆర్ ఎస్ పాకిట్స్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతు కూలీ లు ఉదయం పొలం వెళ్లి 11గంటలకు తిరిగి రావాలని, ఖద్దర్ బట్టలు ధరించాలని, వృద్ధులు గొడుగులు, చెప్పులు ధరించాలని, రంగు బట్టలు సిల్క్ బట్టలు ధరించ్చవద్దని ఇంకా వడదెబ్బ తగలకుండా ఎలా మెస్లుకోవాలి అనే పలు విషయాలు ప్రజలు కు అవగాహన పరచినారు. ఈ కార్యక్రమం లో పి.హెచ్.సి ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది హెచ్.ఈ.ఓ సనప గోవింద్, హెచ్.ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్.వి కౌసెల్య, హెచ్.ఎస్ లంకా కొండ య్య, ఏ.ఎన్.ఎం లు వంగూరి విజయకుమారి, భారతి, లక్ష్మి, డి లీలా, సునీలా రాణి, నాగమణి, రాజేశ్వరి, బి ఆరుణా, జె విజయలక్ష్మి, విజయకుమారి, నాగమని, బస్తీ, పల్లె దావా ఖానా వైద్య సిబ్బంది డా.హేమ లత, జాహ్నవి, ఎం.ఎల్.హెచ్.పి లు ఐశ్వర్య, వెంకట లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్, నాగేశ్వరావు,ఆయా ప్రాంత జిపి సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి కదలిన పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా నాయకులు...

ఖమ్మంటౌన్,ఏప్రిల్13(జనంసాక్షి) కామ్రేడ్ జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే సదస్సు కు ఖమ్మం నుండి హైదరాబాద్ కు బయలుదేరిన పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా బృందం ఈ సందర్భంగా పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లాఅధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 14, 1972న 32కత్తి పోటులతో మతోన్మాద చేతిలో జార్జ్ రెడ్డి అమరులై నేటికి 52 ఏళ్లు గడుస్తున్నా జార్జి ఇంకా మన మధ్య సజీవ జ్ఞాపకంగా, విప్లవశక్తిగా జీవిస్తున్నాడన్నారు.జార్జ్ రెడ్డి పొట్టన పెట్టుకున్నా వారే నేడు దేశం లో ప్రజలను కుల మతాలుగా చీల్చి, కరుడుగట్టిన హిందుత్వాన్ని ప్రచారం చేయడం కోసం, విద్యా కార్పొరేటికరణ చేస్తూ , జాతీయ విద్యావిధానం అనే ముసుగు ధరించి కార్పొరేట్లకు దోచిపెట్టే విధానమే నేడు అధికారం చెలాయిస్తుండటాన్ని మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు....భారతదేశంలో చారిత్రకంగా అణిచివేతకు, దోపిడీకి గురైన వర్గాలకు ఇంతకు ముందున్న కొద్దిపాటి అవకాశాలను కూడా బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నది దానికి నిదర్శనమే 2020లో తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఈ ప్రగతి నిరోధక విధానాలకు పరాకాష్ట అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ విధానాన్ని పార్లమెంటులో కూడా చర్చించకుండా, రాష్ట్రాలతో చర్చించకుండా దేశ ప్రజల మీద రుద్దడంలో రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలను తుంగలో తొక్కింది అని వేరే చెప్పనవసరం లేదు. అంతేకాకుండా రాజ్యాంగంలో పొందుపరచబడ్డ సెక్యులరిజం, సోషలిజం అనే పదాలను ఉద్దేశపూర్వకంగానే ఈ విధానంలో లేకుండా చేసింది. ప్రస్తుత మోడీ ప్రభుత్వ అత్యంత ప్రగతి నిరోధక సిద్ధాంతానికి అనుగుణంగా ఈ విధానంలో ప్రాథమిక నూతన విద్యా విధానంలోని ప్రజా వ్యతిరవిద్యలో హిందుత్వ మతోదాన్నిదం చరిత్రను, సామాజిక శాస్త్రాలను వక్రీకరించడం, ప్రకృతి శాస్త్రాలలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠాలను తొలగించడం జరుగుతున్నది. అలాగే పరిపాలన యంత్రాంగం ద్వారా కుల, మత, వర్గ ఆధిపత్యాల భావజాలాన్ని, అలాగే భాష, లింగ ఆధిపత్యాలను ప్రవేశపెట్టి భారత దేశంలోని వైవిధ్యభరితమైన, భిన్నమైన తాత్విక, మతవిశ్వాసాలను అంతం చేసి హిందుత్వ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడమే బీజేపీ ఒక్క సిద్ధాంతం అన్నారు.ఈ సందర్భంగా నెల 14నా ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సదస్సు ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు...ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షు రాలు దీపికా, జిల్లా నాయకులు వినయ్, కార్తీక్, చందు, పృథ్వీ, మణికంఠ, సందీప్, స్పందన తదితరులు పాల్గొన్నారు..

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమై

కల్లూరు ఏప్రిల్,13(జనం సాక్షి)

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రముఖ రైతు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందారు. శనివారం కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే మట్టారాగమై పార్టీ శ్రేణి ద్వారా సమాచారం తెలుసుకొని కీర్తిశేషులు కొమ్మినేని లక్ష్మీనారాయణచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన మాడిశెట్టి పద్మావతి మృతి చెందిన సమాచారం తెలుసుకొని వారి గృహానికి చేరుకొని పద్మావతి భౌతికైన సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామానికి చెందిననూకర గురవయ్య ఇటీవల మృతి చెందగా వారి గృహానికి వెళ్లి గురవయ్య చిత్రపటాన్ని పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇరువురు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కప్పల బంధం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జాస్తి శ్రీనివాసరావు అత్త యార్లగడ్డ సీతామాలక్ష్మి శనివారం మృతి చెందారు. సమాచారం మేరకు ఎమ్మెల్యే మట్టారాగమై సీతామాలక్ష్మి భౌతికని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా బాధిత కుటుంబాల సభ్యులు బంధువులు, వల్లభనేని భద్రయ్య, వల్లభనేని భాస్కరరావు, కాటమనేని బాబురావు, వల్లభనేని బాబురావు,మాడిశెట్టి శ్రీనివాసరావు, రంగు లక్ష్మణరావు, జక్కు కృష్ణయ్య, జాస్తి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు ,పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్, బొల్లం రామారావు, లింగన బోయిన పుల్లారావు, సంగం రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

